నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం
24 జనవరి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# రాష్ట్ర భవిష్యత్ దశ దిశ నిర్ధేశకుడు

# నారా లోకేష్



రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా జరిగాయి. అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిన తర్వాత నారా జన్మదిన వేడుకలు తొలిసారి జరుగుతున్నందున జిల్లా వ్యాప్తంగా ఉన్న తెదేపా శాసనసభ్యులు, ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాలతో పలు కార్యక్రమాలు నిర్వహించి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గంలో వృద్ధులకు పండ్లు పంపిణీ, విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ, కొంతమందికి ఆర్థిక సహాయ చెక్కులు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా శాసనసభ్యులు నారా లోకేష్ కు శుభాకాంక్షలు చెప్పడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు, జిల్లా అంతటా లోకేష్ జన్మదిన వేడుకలు పండుగలాగా జరిగాయి...

– మంగళగిరి మేజర్ న్యూస్

- మంగళగిరి నియోజకవర్గంలో ఘనంగా యువనేత జన్మదిన వేడుకలు
- జిల్లాలో పండుగలా సాగిన లోకేష్ జన్మదిన వేడుకలు
- నృసింహాని ఆలయంలో ప్రత్యేక పూజలు
- కోలాహలంగా రక్తదాన శిబిరాలు
- వాడవాడలా కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలు

అంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్ దశ దిశ నిర్దేశకుడు, ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గురువారం ఉదయం టిడిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలీయ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య , టిటిడి బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీ దేవి, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్ధసారధి, టిడిపి నాయకులు సంకా బాలాజీ గుప్తా, వాకా మాదవరావు, గాదె పిచ్చిరెడ్డి, గాజుల శ్రీనివాసరావు, కారంపూడి అంకమ్మరావు, జోన్నాదుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**నృసింహ ఆలయం వద్ద అల్పాహారం పంపిణీ**

మంగళగిరి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా గురువారం ఉదయం మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద తెలుగు మిగతా 4వ పేజీలో






## మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**మంగళగిరి మేజర్ న్యూస్ :** ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం అన్ని మండలాల్లో మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్టీఆర్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో అన్ని మండలాల్లో కలిపి 501 మంది రక్తదానం చేశారు. తాడేపల్లి మండలం కుంచనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను మండల పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు ప్రారంభించారు. ఈ శిబిరంలో 113 మంది రక్తదానం చేశారు. తాడేపల్లి పట్టణ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను టౌన్ పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ప్రారంభించగా 86 మంది రక్తదానం చేశారు. దుగ్గిరాల టీడీపీ



కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరంను మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత ప్రారంభించగా 119 మంది రక్తదానం చేశారు. మంగళగిరి పట్టణం, రూరల్ కలిపి మంగళగిరి పట్టణంలోని మయూరి టెక్ పార్క్ ఎదురుగా మీయామీ కేఫ్ పక్కన ఉన్న గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంను ఎమ్మెల్సీ పంచుమర్తు అనురాధ ప్రారంభించగా ఈ శిబిరంలో 183 మంది రక్తదానం చేశారు. పంచుమర్తి అనురాధ ముందుగా మంత్రి నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి రక్తదాతలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ ఒక వ్యక్తిచేసే రక్తదానం మరొవ్యక్తికి ప్రాణదానం చేస్తుందని అన్నారు. ఓటమి నుంచి పాఠాలు నేర్చి, గెలుపు బాట వేసుకున్న గొప్ప నాయకుడు నారా లోకేష్ అని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. నేడు మంగళగిరిలో మంత్రి నారా లోకేష్ అభిమానులు స్వచ్ఛందంగా ఆయన బర్త్ డే వేడుకల్లో పాల్గొని రక్తదానం చేశారు. విద్యార్ధిగా ఉన్నత చదువులు అభ్యసించడం, హెరిటేజ్ పుడ్స్ లో డైరెక్టర్ గా పనిచేయడం, అనంతరం ప్రజల కోసం పనిచేయడానికి రాజకీయాల్లోకి అడుగుపెట్టడం, పార్టీ కోసం అహోర్నిశలు శ్రమించే కార్యకర్తల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడం, కార్యకర్తల ప్రమాద బీమా

మిగతా 3వ పేజీలో

## సరికొత్త హంగులతో "నేటి దినపత్రిక సూర్య" డైరీ ఆవిష్కరణ



సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించి, నిత్యం నవ్య నూతనత్వం తో కూడిన వార్తలు ప్రచురిస్తున్న "నేటి దినపత్రిక సూర్య" పరితపిస్తోందని, ఇది ఎంతో అభినందనీయమని శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం అన్నారు. గురువారం నేటి దినపత్రిక సూర్య **2025** నూతన సంవత్సర డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సరికొత్త హంగులతో డైరీ ని రూపొందించిన ఎన్ డి పి సూర్య దినపత్రిక యాజమాన్యాన్ని పాత్రికేయులను ఆయన అభినందించారు. డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో ఇన్చార్జ్.పి.బాలు, జిల్లా ఇన్చార్జ్ జి శ్రీనివాసరావు, గుంటూరు స్టాఫ్ రిపోర్టర్ దావూరియా నాయక్, రిపోర్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

– గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

## ఏఐటియుసి మహాసభను జయప్రదం చేయండి



పెదకాకాని,మేజర్ న్యూస్ : ఆటోనగర్ కాంప్లెక్స్ సెంటర్ నందు ఆటో వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గుంటూరు జిల్లా 8వ, మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన గుంటూరు జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ ( బుజ్జి )మాట్లాడుతూ ఆటో రంగాన్ని పరిశ్రమగా గుర్తించి సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని, జీవో నెంబర్ 21, 31లను వెంటనే రద్దు చేయాలన్నారు.ఆటో కార్మికులకు జీరో వడ్డీ తో బ్యాంకు ద్వారా ఫైనాన్స్ రుణ సౌఖ్యం కల్పించాలని, 50సంవత్సరాలు నిండిన ప్రతి ఆటో డ్రైవర్ కు రూ.10 వేలు పెన్షన్ ఇవ్వాలని అన్నారు. ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలని,కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వస్తే ఒక్కో కార్మికుడికి రూ.15 వేల సాయం అందిస్తామనీ చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల24వ,తేది గుంటూరు సిపిఐ కార్యాలయంలో జరిగే గుంటూరు జిల్లా ఆటో డ్రైవర్ & వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం కొరకు జిల్లాలోని ఆటో కార్మికులందరూ హాజరై మహాసభలను జయప్రదం చేయాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు పోరాడే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో త్రిపర్ణ ఈశ్వరరావు, నరసింహా రెడ్డి, శ్రీనివాసరెడ్డి, హనిమిరెడ్డి, ప్రభాకరరెడ్డి, శివ, కేలం శ్రీనివాసరావు రెడ్డి, రాములు, కొండారెడ్డి, శివనాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



పెదకాకాని, మేజర్ న్యూస్ : పెదకాకాని శాఖ గ్రంథాలయం గ్రంథాలయ అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సుభాష్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీచర్స్ నాగలక్ష్మి, రాధిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీఎంసి కార్మికుల ఆర్జీలు అధిక ప్రాధాన్యత క్రమంలో పరిష్కారించాలి

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ : నగరపాలక సంస్థలో పని చేసే కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా నిర్వహించే గ్రీవెన్స్ కు అందే ఫిర్యాదులు, ఆర్జీలను అధిక ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులను ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ కార్మికుల ప్రత్యేక గ్రీవెన్స్ ని కమిషనర్ ఛాంబర్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విభాగాల వారీగా కార్మికుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రీవెన్స్లో అందే ఆర్జీలను, ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విభాగాధిపతులను ఆదేశించామని తెలిపారు. కార్మికులు కూడా కేటాయించిన విధులను అంకిత భావంతో నిర్వహించాలని, జీతాలు, ఇతర అలవెన్స్ లు, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సమస్యలపై గ్రీవెన్స్ లో నేరుగా తమ దృష్టికి తేవాలన్నారు. అనంతరం గాంధీ పార్క్ లో వర్క్ ఔట్ సోర్సింగ్ పద్ధతి పై విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ ని వర్క్ ఔట్ సోర్సింగ్ కాకుండా ఔట్ సోర్సింగ్ లో టెండర్ పిలిచి, కనీస వేతనాలు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, అర్బన్ హెల్త్ సెంటర్ లలో విధులు నిర్వహిస్తున్న అవుట్సోర్సింగ్ మహిళా మల్టి పర్పస్ హెల్త్ అసిస్టెంట్లకు నగరపాలక సంస్థ డిస్పెన్సరిలో విధులు కేటాయించాలని, పారిశుధ్య విభాగములో ఔట్ సోర్సింగ్ పద్ధతిపై విధులు నిర్వహిస్తున్న మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లకు ఇంచార్జి ఇన్స్పెక్టర్లుగా విధులు కేటాయించాలని ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మధుబాబు, యుజిడి కార్మికుల పెండింగ్ అలవెన్స్ లను మంజూరు చేయాలని యాకోబు కోరారు. కార్యక్రమంలో ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, విభాగ సూపరిండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెదేపాలో శాశ్వత సభ్యత్వం తీసుకున్న రావిపాటి



గుంటూరు, మేజర్ న్యూస్ : కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి, గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ ల చేతుల మీదగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయి కృష్ణ లక్షరూపాయలు చెల్లించి తెదేపా పార్టీ శాశ్వత సభ్యత్వం అందుకున్నారు. గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూలి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకోవడం ఎంతో గర్వంగా ఉందని కార్యకర్తలను సొంత కుటుంబసభ్యుల్లా చూసే ఏకైక పార్టీ తెలుగుదేశమే అని తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో సమాజంలో గౌరవం,గుర్తింపు లభిస్తాయని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా యువనేత ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 26 న 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రారంభమైన టీడీపీ సభ్యత్వ నమోదు రికార్డు స్థాయిలో చేరారని చెప్పారు. కోటి సభ్యత్వాలు దాటిందంటే ప్రజల్లో తెలుగుదేశం పార్టీ పట్ల నమ్మకం ఏస్థాయిలో ఉందో అర్థం అవుతుందని నానాటికీ విశేష ఆదరణ పొందుతోందన్నారు. రూ.100లు చెల్లించి తీసుకునే సభ్యత్వంతో రూ. 5లక్షల బీమా ప్రయోజనం లభిస్తుం దన్నారు. దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదాలబారిన పడినప్పుడు, తెలుగు దేశం పార్టీ బాధితుల కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తుంది. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా వైద్య సేవలు, విద్యాభ్యాసం వంటి ఎన్నో ప్రయోజనాలు, పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అందిస్తోం దన్నారు. కార్యక్రమంలో మాజీ తెలుగుయువత జిల్లా అధ్యక్షులు కొమ్మినేని సాంబశివరావు. అర్బన్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ముత్తినేని రాజేష్,జాగర్లమూడి శ్రీనివాస్, బండారు ప్రసాద్ తథితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిలో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



తాడేపల్లి, మేజర్ న్యూస్ : తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో మంగళగిరి నియోజకవర్గ శాసనసభ్యులు, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గుండిమెడ ప్రభుత్వ పాఠశాలలో కేకు కటింగ్ చేశారు.అనంతరం విద్యార్థులకు పండ్లు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ విద్యార్థుల మధ్య విద్య శాఖ మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో లోకేష్ ఎప్పుడూ ముందుంటా రన్నారు. భవిష్యత్తులో టీడీపీకి లోకేష్ దశ దిశ అని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కళ్ళం రాజశేఖరరెడ్డి, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కుంచనపల్లిలో...**

మంగళగిరి శాసనసభ్యులు, ఐటీ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. తొలుత కేక్ కటింగ్ చేసి అనంతరం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాడేపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు అమరా సుబ్బారావు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అనేక సంక్షేమ పథకాలు తన సొంత నిధులతో అభివృద్ధి చేసిన ఘనత నారా లోకేష్ ది అని, రాష్ట్రంలో అత్యంత అధికృత సాధించిన మూడో స్థానంలో నిలిపిన మంగళగిరి ప్రజల తరపున, పార్టీ నేతల తరపున, కార్యకర్తల తరపున ఆయన మరెంతో ఉన్నత స్థాయికి చేరాలని, ప్రజలందరి ఆశీస్సులతో మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని కోరారు.

**చిగురు ఆశ్రమంలో...**

మంగళగిరి శాసనసభ్యులు, ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా గురువారం టీడీపీ తెలుగు యువత నాయకులు కొల్లి సురేష్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తొలుత కేక్ కటింగ్ చేసి అనంతరం పిల్లలకు పండ్లు, పుస్తకాల పంపిణీ చేశారు. అనాథ పిల్లల తో పాటు పార్టీ నేతలు, కార్యకర్తలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అగ్రి మిషన్ వైస్ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి,జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కళ్ళం రాజశేఖర్ రెడ్డి,తాడేపల్లి మండల అధ్యక్షులు అమర సుబ్బారావు,మాజీ మండల అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ లతో పాటు పలువురు పార్టీ జిల్లా, నియోజకవర్గ, మండల నేతలు పాల్గొన్నారు.

# హిందూ ఫార్మసీ కళాశాలలో ఘనంగా నేతాజీ జన్మదిన వేడుకలు



గుంటూరు మేజర్ న్యూస్ : స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ మధుసూదన్ రావు తెలిపారు. కళాశాల యాజమాన్యం సభ్యులు, అధ్యాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, ఆజాద్ హిందూ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ మన దేశానికి స్వతంత్రానికి చేసిన సేవలను , త్యాగాలను గురించి విద్యార్థులకు తెలిపారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలని కొనియాడారు. అలాగే పరిశోధనలు చేసి కళాశాల అభివృద్ధికి సహకరించాలన్నారు. గౌరవ అధ్యక్షులు డాక్టర్ మన్నవ రాధాకృష్ణ మాట్లాడుతూ కళాశాల అధ్యాపకులు ఔషధాల తయారీలో పేటెంట్స్ కోసం కృషి చేయాలి అన్నారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్ మధుసూదన్ రావు మాట్లాడుతూ నాక్ కు సంబంధించిన వివిధ వర్గాల ప్రతి నిధులు గత సంవత్సరంలో జరిగిన కార్యక్రమాలను ఆయా విభాగాల లో పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వి నాగభూషణం, ఫార్మా డి డైరెక్టర్ పి సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ ప్రత్యూష, రీసెర్చ్ ఆర్ గోవింద రాజన్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ఆరుగురు నిందితుల అరెస్ట్

- రూ.50వేల విలువైన 1250 గ్రాముల గంజాయి స్వాధీనం
- వివరాలను వెల్లడించిన నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి మురళీకృష్ణ



తాడేపల్లి, మేజర్ న్యూస్ : గంజాయి విక్రయిస్తున్న ఆరుగురు నిందితులను తాడేపల్లి పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.50వేల విలువైన 1250 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తాడేపల్లి పోలీస్ స్టేషన్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి మురళీకృష్ణ కేసు వివరాలను వెల్లడించారు. తాడేపల్లి మహానాడుకు చెందిన బండిరెడ్డి నందు అలియాస్ పెద్దబాబు, వడ్డేశ్వరం కు చెందిన షేక్ మహబూబ్ బాషా, షేక్ మహబూబ్ జానీ, షేక్ బాజీ, పాత మంగళగిరికి చెందిన ఓట్ల ప్రవీణ్,తాడేపల్లి మహానాడు ప్రాంతానికి చెందిన మేడ ఆనందరావు అనే యువకులు కొంతకాలంగా గంజాయిని సేవించడంతో పాటు గంజాయి విక్రయాలు కూడా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఆరుగురు నిందితులు తాడేపల్లి కృష్ణా కెనాల్ ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న తాడేపల్లి సిఐ బి. కళ్యాణ్ రాజు తన సిబ్బందితో సంఘటన ప్రాంతానికి చేరుకొని నిందితులను అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. నిందితుల వద్ద రూ. 50 వేల విలువైన 1250 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

**మహానాడుకు చెందిన గంజాయి విక్రేత**

మణికంఠ పరారీలో ఉన్నాడు. కాగా నార్త్ సబ్ డివిజన్ పరిధిలో గంజాయి విక్రయాలపై ఉక్కు పాదం మోపనున్నట్లు డీఎస్పీ తెలిపారు. గంజాయి అమ్మే వారిపై, గంజాయి సేవిస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న నిందితులను చాకచక్యంగా అరెస్టు చేసిన తాడేపల్లి సిఐ కళ్యాణ్ రాజు, పోలీస్ సిబ్బందిని డీఎస్పీ మురళీకృష్ణ అభినందించారు.

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కోఆర్డినేటర్

**ఏ ఎన్ యు / పథకాకాని మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలో జరుగుతున్న పరీక్షల కేంద్రాలను పీజీ అండ్ ప్రొఫెషనల్ కోర్సుల కోఆర్డినేటర్ ఆచార్య యం సుబ్బారావు గురువారం తనిఖీ చేశారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ సైన్స్ ఆర్ట్స్ ఎంబీఏ ఎంసీఏ కోర్సుల మూడో సెమిస్టర్ రెగ్యులర్, సప్లమెంటరీ పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు జరిగాయి. పరీక్షలు జరుగుతున్న సమయంలో హెచ్ ఆర్ డి కామర్స్, పొలిటికల్ సైన్స్ విభాగాలను సందర్శించిన ఆయన విద్యార్థుల హాల్ టికెట్లను, గ్యాలిలను పరిశీలించారు. అలాగే విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఫ్యాన్లు, లైట్లు, మంచినీటి సౌకర్యం లను క్షుణ్ణంగా



పరిశీలించి ఇన్విజిలేటర్లకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం మన బాధ్యత అని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో తాగునీరు లైట్లు ఫ్యాను ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గడిచిన ఆరు నెలలుగా జరిగిన వివిధ పరీక్షల పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినప్పుడు తాను ఇదే విషయాలను ఆయా పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లకు సూచించినట్లు పేర్కొన్నారు. తద్వారా పరీక్ష రాసే విద్యార్థి మానసికంగా ఇబ్బంది కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. బుధవారం నుంచి ఉమ్మడి గుంటూరు జిల్లా లో 14 ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మూడు కేంద్రాలలో ప్రారంభమైన ఇంజనీరింగ్ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ సప్లిమెంటరీ పరీక్షల సందర్భంగా ఆయా పరీక్ష కేంద్రాల తనిఖీలలో భాగంగా ఇంజనీరింగ్ కళాశాలలో గతంతో పోల్చుకుంటే ఇప్పుడు వసతులు మెరుగు అయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు

**గుంటూరు మేజర్ న్యూస్ :** సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకులను పరాక్రమ దివస్ గా నగరంలో మండల అధ్యక్షులు వక్కలగడ్డ తిరుమలరావు, మల్లాల లక్ష్మీనారాయణ, మలిశెట్టి పవన్ ఆధ్వర్యంలో అరండల్ పేట, పట్నంబజార్, నాజ్ సెంటర్ నందు వారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 4వ మండలం స్థానిక అరండల్ పేటలోని నేతాజీ విగ్రహానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నాలుగో మండల అధ్యక్షులు వక్కలగడ్డ తిరుమలరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు దారా అంబేద్కర్, రాష్ట్ర పబ్లిసిటీ అండ్ లిటరేచర్ కన్వీనర్ పాలపాటి రవికుమార్, దర్శనపు శ్రీనివాస్, నేరెళ్ల



మాధవరావులు విచ్చేసి సుభాష్ చంద్రబోస్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా పరాక్రమ దివస్ ను నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ ఆజాద్ హింద్ ఫౌజ్ భారతదేశానికి మొట్టమొదటి ఆర్మీని ఏర్పాటు చేసి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ నేతాజీ 1897 జనవరి 23న ఒడిశా లోని కటక్ లో జానకినాథ్, ప్రభావతి బోస్‌ల దంపతులకు జన్మించారు రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానందలు సూచించిన మార్గంలో పయనిస్తూ భారత జాతి దాస్య శృంకాలను తేన్చేదుకు కంకణం కట్టుకున్న ధీరశాలి. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు, నేరెళ్ల మాధవరావు, పాలపాటి రవికుమార్, దారా అంబేద్కర్, మంత్రి సుగుణ దర్శనపు శ్రీనివాస్, చరక కుమార్ గౌడ్, వైవి సుబ్బారావు, పెమ్మరాజు సుధాకర్, ఈమని మాధవరెడ్డి, రమాదేవి, పద్మనాభం, చంద్రశేఖర్, వెంకట్, మందలపు సురేష్, జితేంద్ర గుప్తా, గురుదేవరాయలు, కృష్ణమూర్తి, సాధు రామకృష్ణ, దేసు సత్యనారాయణ, కోట బ్రహ్మం, అన్నా పూర్ణచంద్రరావు, మంగేశ్వరరావు,ఆరిఫ్, ఏసోబు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** మండలతెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నియోజకవర్గం శాసనసభ్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలను గురువారం దుగ్గిరాలలో ఘనంగా నిర్వహించారు .మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు .ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా 70 మంది రక్తదాతలు రక్తదానం చేశారు. మండలంలోని చింతలపూడి ప్రియదర్శిని కళాశాల విద్యార్థులు శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. పుట్టినరోజు సందర్భంగా బాణసంచా కాలుస్తూ



కూటమి నాయకులు భారీ కేకును కట్ చేసి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు తదనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు . .అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల ఎంపీపీ షేక్ జబీన్ కేసం, నేని శ్రీ అనిత, గూడూరు వెంకటరావు ,పసుపులేటి శ్రీనివాసరావు ,మండల ఉపాధ్యక్షులు పసుపులేటి సాయి చైతన్య, పార్టీ నాయకులు వాసిరెడ్డి శ్రీనివాసరావు ,వల్లూరు నరసింహారావు, ఎండి, నిజాముద్దీన్, తోటకూర సీతారామయ్య ,కొండూరు ముత్తయ్య, మారుతి వరప్రసాద్, జంపాల. కుసుమ కుమారి, చందు రామారావు , చందు విజయలక్ష్మి, శ్రీవాణి ఉజ్వల హరిణి ,మరియ రోజమ్మ కేసం, నే ని వాసు బాబు, అశోక్ ,పార్టీ కార్యకర్తలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారి పై కఠిన చర్యలు : నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో ఇంటింటి చెత్త సేకరణ, ఖాళీ స్థల యజమానులకు నోటీసులు జారీ చేయడంలో శానిటేషన్ కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారి పై కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం కమిషనర్ శ్రీరామ్ నగర్, ఎన్జీఓ కాలనీ, ఏటి అగ్రహారం, సాయి నగర్, దుర్గా నగర్, కెవిపి కాలనీ, కావేరి కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి, పారిశుధ్య పనులు, అభివృద్ధి పనులను పరిశీలించి, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి, ఇంటింటి చెత్త సేకరణ, డ్రైన్ల శుభ్రంపై ప్రజల ఫిర్యాదు మేరకు కార్యదర్శులు, ఇన్స్పెక్టర్ల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజారోగ్య



విభాగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇప్పటికే నూతన కాంపాక్టర్ బిన్లు, పుష్ కాట్స్ అందించామని, వెహికిల్ షెడ్ లో పారిశుధ్య పనులకు వినియోగించే వాహనాల మరమత్తులను యుద్ధప్రాతిపదికన చేపట్టడానికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. నగరంలో పారిశుధ్య పనుల మెరుగుదల కోసం కృషి చేస్తుంటే కొంత మంది సిబ్బంది, అధికారులు నిర్లక్ష్య వైఖరితో ఉంటున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రత్యేక అధికారులు మరింత శ్రద్ధ చూపాలని, ఎంహెచ్ఓ, సిఎంఓహెచ్ లు రోజు ఉదయం, మధ్యాహ్నం క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని ఆదేశించారు. ఖాళీ స్థలాల అశుభ్రంపై ప్రజల నుండి పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నాయని, వార్డ్ సచివాలయాల వారీగా ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి, స్పందించని స్థలాల్లో జిఎంసి బోర్డ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నగర ప్రజలు కూడా గుంటూరు నగరాన్ని సుందర, శుభ్రమైన నగరంగా తీర్చిదిద్దుకోవడానికి నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు. తమ ఇంటి ముందుకు చెత్త తీసుకోవడానికి ప్రజారోగ్య కార్మికులు రాకుంటే జిఎంసి కాల్ సెంటర్ 0863-2345103 కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. పర్యటనలో డిఈఈ మధుసూదన్, ఏసిపి వెంకటేశ్వరరావు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

(మొదటి పేజీ తరువాయి)

రూ. 5 లక్షలు ఏర్పాటు చేయడం వంటి ఎన్నో గొప్ప కార్యక్రమాలను లోకేష్ రూపొందించడం జరిగింద న్నారు. అదే సందర్భంలో గతంలో పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా రాష్ట్రంలో 23 వేల కి.మీ మేర



గ్రామీణ రహదారులను తీర్చిదిద్దడం, ఎల్ ఈ డీ బల్బులు వంటి ఎన్నో వినూత్న కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చిన ఘనత నారా లోకేష్ దేనని ఆమె అన్నారు. ఎక్కడా చెక్కుచెదరని విశ్వాసంతో మంగళగిరి ప్రజలకు 27 రకాల సేవలను అందిస్తూ వారికి అనునిత్యం అందుబాటులో ఉంటూ, అన్న క్యాంటీన్ లతో సహా వైద్య, విద్య, ఉపాధి కల్పనలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ప్రజలను వ్యక్తిగతంగానూ కలుస్తూ, నేడు మంగళగిరి ప్రజల్లో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుంటూ 91 వేల ఓట్ల మెజార్టీతో ఓడిన చోటే గెలిచి నిలబడిన చరిత్ర మంత్రి నారా లోకేష్ కు మాత్రమే దక్కుతోందన్నారు. 40 సంవత్సరాల తర్వాత మంగళగిరిలో టీడీపీ జెండా రెపరెపలాడించడంతో పాటు నేడు మంగళగిరిని రాష్ట్రానికి అభివృద్ధి మోడల్ గా తీర్చిదిద్దడం కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. నేడు మంగళగిరి ప్రజలు మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలను స్వచ్ఛందంగా ఏర్పాటు చేయడం, బ్లడ్ డోనేషన్ క్యాంప్ ల ద్వారా రక్తదానం చేయడం, సేవా కార్యక్రమాలు చేపట్టడం చూస్తూంటే మా అందరికీ ఎంతో సంతోషంగా ఉందన్నారు. గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యా, ఐటీ శాఖా మాత్యులు నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా భారీగా వేడుకలు జరుపుకుంటున్నారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో కోటి సభ్యుత్వాలు చేసుకోవడం గొప్ప విషయమన్నారు. 2009 ఎన్నికల సమయంలో డీబీటీ ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయాలని తొలిసారి సూచించిన వ్యక్తి నారా లోకేష్ అన్నారు. దాదాపు కోటి మంది పార్టీ సభ్యత్వాలు నమోదు చేసుకోవడంలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజల జీవితాలను అస్తవ్యస్థం చేస్తున్న వేళ, తన యువగళం పాదయాత్రతో ప్రజల కష్టాలను తెలుసుకున్న వ్యక్తన్నారు. పాదయాత్రలో ఆయనపై ఎన్నో కేసులు పెట్టినా, ఇబ్బందులకు గురి చేసిన మొక్కవోని ధైర్యంతో ఒక మిసైల్‌గా ముందుకు వెళ్లారన్నారు. 2024లో టీడీపీ మేనిఫెస్టో రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు.. వచ్చే 5 ఏళ్లలో 20 లక్షల కొత్త ఉద్యోగాలు యువతకు కల్పించాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారన్నారు.. దీనికనుగుణంగా నేడు గూగుల్, హెచ్ సీఎల్ టీసీ ఎస్, వంటి ప్రపంచ ప్రఖ్యాత్య ఐటీ సంస్థలను రాష్ట్రానికి తీసుకొచ్చి, వారికి కావాల్సిన కనీస మౌలిక సదుపాయాలు అందించే ప్రయత్నం చేస్తున్నారు. అదే సమయంలో ఐటీ సంస్థలు, బహుళ వాణిజ్య పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్య అభివృద్ధి శిక్షణలను యువతకు అందిస్తూ.. వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దుతూ.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పడవల మహేష్, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, భోగి వినోద్, మస్తాన్ వలీ, గౌరి శంకర్, షేక్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఉద్యమాలకు నేతాజీ సాయుధ పోరాటమే స్ఫూర్తి

**గుంటూరు మేజర్ న్యూస్ :** తాడిత పీడిత అణగారిన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ, కుల మత, అవినీతి, దుర్మార్గ దాష్టికాలతో అంటకాగుతున్న స్వార్ధ రాజకీయ శక్తులకు ఎదురొడ్డి అలుపెరుగక సాగించిన జనసేన పార్టీ ఉద్యమాలకు స్వతంత్ర్య సమరంలో నేతాజీ సుభాష్ చంద్రభోస్ సాగించిన సాయుధ పోరాటమే స్ఫూర్తి అని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



అన్నారు. నేతాజీ 128 వ జయంతి సందర్భంగా 6 వ డివిజన్ జనసేన అధ్యక్షులుదళవాయి భార్గవ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కొత్తపేటలోని అయన విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి నివాళులార్పించారు. బోలో స్వతంంత్ర్య భారత్ కి జై , భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ కోట్లాదిమంది భారతీయులలో స్వాతంత్ర్య కాంక్షను రేకెత్తించి, ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకెళ్లటంలో నేతాజీది కీలకపాత్ర అన్నారు. ఉరకలెత్తే నెత్తురు పారే యువకులలో దేశభక్తిని రగిల్చి బ్రిటీష్ పాలకుల గుండెల్లో నిద్రించిన సమరవీరుడు నేతాజీ అన్నారు. ఆజాద్ హిందూ పౌజ్ స్థాపించి బ్రిటీష్ వారికి కంటిమీద కునుకు లేకుండా చేసిన మహా నాయకుడు సుభాష్ చంద్రభోస్ అంటూ కొనియాడారు. జననం తప్ప మరణం లేని గొప్ప దేశ భక్తుడు నేతాజీ పోరాట స్ఫూర్తి ప్రతీ ఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. దేశం కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడిన వీరులకు ప్రతీ భారతీయుడు సదా ఋణపడి ఉంటారని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు జీజా, హైమావతి , ఫిరోజ్ , అప్పిశెట్టి రంగా , , గాదె లక్ష్మణ్ రావు , తాడివాక సుబ్బారావు, సురేష్ జైన్ , సుధీర్, గంటా కిరణ్, బాజీ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్ దశ దిశ నిర్దేశకుడు నారా లోకేష్





(మొదటి పేజీ తరువాయి)

యువత పట్టణ కార్యదర్శి తోట గౌరీ శంకర్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పడవల మహేష్, మంగళగిరి నియోజకవర్గ టిఎన్టీయూసి కార్యదర్శి గోసాల రాఘవ లు అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జోన్నాదుల బాలకృష్ణ, రంగిశెట్టి పెద్దబ్బాయి, బాబు ఫరీఫ్, మస్తాన్ వలీ తదితరులు పాల్గొన్నారు.

**స్వర్ణకార కుటుంబానికి 3 లక్షల నగదు అందచేత**

శ్రీ లక్ష్మీనరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వర్ణకారుడు బాల నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందగా, ఆకుటుంబానికి నారా లోకేష్ సౌజన్యంతో ఇన్సూరెన్స్ 3 లక్షల రూపాయల చెక్ ను టిటిడి బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి అందచేశారు. స్వర్ణకారులకు నారా లోకేష్ సొసైటీ ద్వార ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించటం అభినందనీయం అన్నారు. శ్రీ లక్ష్మీనరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు గుంటి నాగరాజు, గాజుల శ్రీనివాసరావు, పద్మశాలీయ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

**నోట్ పుస్తకాలు , దుప్పట్లు పంపిణీ**

పాత మంగళగిరి జీఆర్ స్కూల్ విధ్యార్డులకు టిటిడి బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి స్టేషనరీ కిట్, పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం కృష్ణ చైతన్య అశ్రమంలో వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాత జోన్నాదుల బాలకృష్ణ, రాష్ట్ర నాయి బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివశేషగిరిరావు, పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, ఆరుద్ర భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

**2 వేల మందికి అన్నదానం**

మంగళగిరి మండల పరిషత్ కాంప్లెక్స్ వద్ద టిడిపి నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరావు అధ్యర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలలో టిడిపి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు పాల్గొన్ని కేక్ కట్ చేశారు. దివ్యాంగునికి మూడు చక్రాల వాహనం చిరు వ్యాపారులకు తొపుడు బండ్లు పంపిణీ చేశారు. అనంతరం 2 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టిడిపి మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, దామర్ల రాజు, షేక్ ఇంతియాజ్, గుత్తికొండ ధనుంజయరావు, సుఖమంచి గిరి, విన్నకోట శ్రీనివాసరావు,న కోగంటి బాబి, తాడిబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**మృతుని కుటుంబానికి 25 వేల ఆర్థిక సాయం అందచేత**

పెదవడ్లపూడి చైతన్య నగర్ లో ఇటీవల మరణించిన ఆటోడ్రైవర్ తోట చల్లారావు కుటుంబానికి టిడిపి నాయకులు అన్నే చంద్రశేఖరరావు 25 వేల రూపాయల ఆర్థిక సాయంను గురువారం అంద చేశారు. గ్రామ జనసేన నాయకులు 15 వేలు, అన్నే చంద్రశేఖర్ 10 వేల రూపాయలు మొత్తం 25 వేలు అందచేశారు.

**ఆకుల జయసత్య ఆధ్వర్యంలో**

యర్రబాలెం బసవతారక నగర్ లో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలలో భాగంగా టిడిపి రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య కేక్ కట్ చేసి ఉచిత మోగా కంటి వైద్య శిబిరంను ప్రారంభించారు. మందడం కు చెందిన హాసీని కంటి ఆసుపత్రి వైద్యులు రహీంబాషా ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. యలమంచిలి పద్మజ అధ్వర్యంలో మేరిస్ హోంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**జవ్వాది కిరణ్ చంద్ ఆధ్వర్యంలో**

మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో టిడిపి తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ ఆధ్వర్యంలో గురువారం నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాణా సంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు మాదల రమేష్ బాబు, యేళ్ళ శివరామయ్య, అన్నే చంద్రశేఖర్, కొడవలి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

**లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు**

నారా లోకేష్ జన్మదినం సందర్భంగా గురువారం ఉదయం మంగళగిరి సెయింట్ పాల్స్ లూథరన్ టౌన్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అదనపు కాపరి రెవరెండ్ నామా నవీన్, సంఘ పెద్దలు కారుమంచి రామారావు, తాడిగిరి సుధీర్, గొర్రె ముచ్చు సికిందర్, చీదర్ల చార్లెస్, వలపర్ల కిషోర్, చర్చి సభ్యులు తోకల దుర్గాప్రసాద్ కొట్టే ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.





# ఎస్ఆర్ఎంలో సిస్టమ్స్ ఇంజినీరింగ్ సమ్మిట్

**వివిధ యూనివర్సిటీల వీసీలు, పారిశ్రామికవేత్తలు హాజరు**

**మంగళగిరి మేజర్ న్యూస్ :** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో రెండు రోజుల పాటు జరిగే సిస్టమ్స్ ఇంజినీరింగ్ సమ్మిట్ గురువారం ఉదయం ప్రారంభమైంది. వర్సిటీలోని అబ్దుల్ కలామ్ ఆడిటోరియం వేదికపై జ్యోతి ప్రజ్వలన చేసిన వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా సమ్మిట్ ను ప్రారంభించారు. ఎస్తానిక్స్ సిస్టమ్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలోని వివిధ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లు, సీఈవోలు, పరిశోధనా రంగానికి చెందిన పలువురు నిపుణులు సమ్మిట్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎం వైస్ ఛాన్సలర్ మనోజ్ మాట్లాడుతూ, అన్ని రంగాల్లోనూ సిస్టమ్స్ ఇంజినీరింగ్ ప్రాధాన్యత పెరుగుతుందనీ, వివిధ పరిశ్రమలు సిస్టమ్స్ ఇంజినీరింగ్ టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్న నేపథ్యంలో యూనివర్సిటీలు సైతం పాఠ్య ప్రణాళికను తదనుగుణంగా మార్చుకోవాలన్నారు. ఎఫ్రానిక్స్ కంపెనీ ఎండీ రామకృష్ణ మాట్లాడుతూ, అభివృద్ధి చెందుతున్న దేశాలు సిస్టమ్స్ ఇంజినీరింగ్పై ప్రత్యేకంగా దృష్టి సారించాయనీ, నూతన ప్రాజెక్టుల ఆవిష్కరణకు సిస్టమ్స్ ఇంజినీంగ్ దోహదపడుతుందన్నారు. ఏవియేషన్, రైల్వేస్, ఎలక్ట్రికల్స్, ఆటోమొబైల్





రంగాల్లో సిస్టమ్స్ ఇంజినీరింగ్ నిపుణులకు మంచి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ వంటి సాంకేతికత సిస్టమ్స్ ఇంజినీరింగ్లోనూ ఉందన్నారు. ఉన్నత విద్యను బోధించే విద్యా సంస్థలు తమ పాఠ్యప్రణాళికల్లో సిస్టమ్స్ ఇంజినీరింగ్కు సంబంధించిన అంశాలను పొందుపర్చాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఈ రంగంలో వర్క్షాప్లు, సెమినార్లు ఎంతో అవసరమన్నారు. విజయవాడ వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు, ఏపీ విఐటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్వీ కోటారెడ్డి, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ గంగాధరరావు, ప్రభృతులు ప్రసంగించారు. అమరావతిలో ఈ తరహా వర్క్షాప్ల నిర్వహణకు ముందుకొచ్చిన ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ, ఎస్తానిక్స్ ఎండీ రామకృష్ణకు వీరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిస్టమ్స్ ఇంజనీరింగ్ ప్రాధాన్యతను తెలియజేసే వీడియోను ప్రదర్శించారు. అనంతరం ఏపీ ఎస్ఆర్ఎం-ఎస్తానిక్స్ మధ్య ఎంవోయూ జరిగింది. ఎస్ఆర్ఎం రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమకుమార్, ఎఫ్రానిక్స్ రామకృష్ణలు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. అదేవిధంగా ఇంకోస్ సంస్థ వివిధ యూనివర్సిటీతో ఎంవోయూ చేసుకుంది విద్యాసంస్థల్లో సిస్టమ్స్ ఇంజినీరింగ్ను అభివృద్ధి పరిచేందుకు అందరూ కృషి చేయాలని వక్తలు సూచించారు. బోయింగ్ కంపెనీ ఫెలో డాక్టర్ యోగానంద్ ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎం వర్సిటీ అసోసియేట్ డీన్ డాక్టర్ మహేశ్వర్ ద్వివేదీ, ఈసీఈ హెడ డాక్టర్ సునీతలు పాల్గొన్నారు.

# నవతరం నాయకుడు నారా లోకేష్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



- ఏపీ టెక్నాలజీ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ
- ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు గుంటూరులో రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ కేక్ ను కట్ చేసి యువనేత నారా లోకేష్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మోహనకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... యువనేత నారా లోకేష్ తన రాజకీయ ప్రస్థానంలో తిరుగులేని నాయకుడిగా ఎదగడం గర్వంగా ఉందని... తండ్రికి తగ్గ తనయుడుగా నారా లోకేష్ రాజకీయాల్లో రాణిస్తున్నారని, పార్టీలో కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించిన లోకేష్ అభినందనీయుడుని కొనియాడారు. అన్న ఎన్టీఆర్ తెలుగుదేశంపార్టీ స్థాపించి తొమ్మిది నెలలలోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించారని, నేడు నారా లోకేష్ సారథ్యంలో కేవలం 85 రోజులలో కోటికి పైగా సభ్యత్వాలు చేసి మరో చరిత్ర సృష్టించారని తెలిపారు. నారా లోకేష్ నాయకత్వం మీద ప్రజల్లో ఉన్న విశ్వాసంకు సభ్యత్వ నమోదు కోటి దాటడం నిదర్శనం అని అన్నారు. సభ్యత్వం ద్వారా వచ్చే పది వేల రూపాయలు మట్టి ఖర్చులు, ప్రమాద బీమా 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచిన నారా లోకేష్‌కు ప్రత్యక ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన ఘనత నారా లోకేష్‌కు దక్కుతుందని, ఆర్థికంగా ఇబ్బందిపడిన కార్యకర్తల కుటుంబాలకు విద్యా, వైద్యం కోసం ఆదుకొంటున్న ఏకైక పార్టీ తెలుగుదేశం అని మోహనకృష్ణ పేర్కొన్నారు. తన నాయకత్వంలో యువత కోసం చేసిన ప్రత్యేక కార్యక్రమాలు, సమాజ శ్రేయస్సు కోసం చేపట్టిన సంస్కరణలతో ప్రజల మన్ననలు పొందుతున్నారని ప్రశంసించారు. పాదయాత్రలో ప్రజల కష్టాలు స్వయంగా చూసిన లోకేష్ వాటిని విస్మరించకుండా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారంపై తన చిత్తశుద్ధిని చాటుకుంటున్నారన్నారు.

**పెట్టుబడుల రాబట్టేందుకే దావోస్ పర్యటన**

రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టే లక్ష్యంలో భాగంగా మంత్రి లోకేష్ దావోస్‌లో బిజీబిజీగా గడుపుతున్నారని, ప్రముఖ సంస్థల సీఈవోలు, చైర్మన్లు, వైస్ ప్రెసిడెంట్లతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తూ... ఏపీలో పెట్టుబడులకు అత్యంత అనుకూల వాతావరణం ఉందని, ముందుకు రావాలని ఆహ్వానించడం శుభపరిణామన్నారు. ఐటీ మంత్రిగా రాష్ట్రానికి రూ.3 లక్షల కోట్ల పైనే పెట్టుబడులు సాధించారని, విద్యా వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టి ప్రక్షాళన చేస్తున్నారని మోహనకృష్ణ ప్రశంసించారు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పంతో లోకేష్ అనునిత్యం శ్రమిస్తున్నారని కొనియాడారు.

**నవతరం నాయకుడు నారా లోకేష్**

కొన్ని దశాబ్దాలుగా పార్టీకి గెలుపన్నదే ఇవ్వని మంగళగిరి నియోజకవర్గాన్ని ఎంచుకుని పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఓటమిపాలైనా... ఎక్కడా కుంగిపోలేదు. ధీరుడిలా రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగారు. ఓడిపోవడమంటే ఆగిపోవడం కాదని... మరింత గొప్పగా పనిచేస్తూ విజయం దిశగా సాగడమని ప్రపంచానికి చాటిచెప్పారు. అధికార వైసీపీ అరాచకాలతో భయభ్రాంతులకు గురైన కేడర్ కు అడుగడుగునా ధైర్యం నూరిపోస్తూ... 226 రోజుల పాటు 3,132 కిలోమీటర్ల యువగళం పాదయాత్ర నిర్వహించారు. పార్టీ విజయానికి బాటలు వేశారు. అన్నింటికీ మించి పార్టీ భవిష్యత్తుపైన, తదుపరి నాయకత్వంపైన తీవ్ర ఆందోళనతో ఉన్న కార్యకర్తలకు నేనున్నానంటూ అంతులేని భరోసా కల్పించారు. ఓడినచోటే 90వేల మెజారిటీతో గెలిచి తనను తాను నిరూపించుకున్న వ్యక్తి నారా లోకేష్ అని ఆయన ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడ్ని వేడుకుంటున్నానని మోహకృష్ణ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నాయకత్వానికి మానవత్వం అద్దిన మార్గదర్శి మంత్రి లోకేష్: చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్ :** రాజకీయ నాయకత్వానికి మానవతా దృక్పథాన్ని అద్ది అందరి మన్ననలు అందుకుంటున్న అరుదైన నాయకుడు మంత్రి లోకేష్ అని కితాబిచ్చారు ప్రభుత్వచీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. విద్యారంగం, యువతపై ఆయనకు ఉన్న ప్రత్యేక అభిమానం, పట్టింపు రేపటి ఆంధ్రప్రదేశ్ మరింత ఉజ్వలంగా ఉండేందుకు బాటలు వేయనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. వినుకొండ మండలం విఠంరాజుపల్లి సమీపంలోని సెయింట్ ఆన్స్ ఉషోదయ మానసిక వికలాంగుల పాఠశాలలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థులకు చీఫ్ విప్ జీవీ స్వయంగా భోజనాలు వడ్డించారు. అనంతరం మాట్లాడిన ఆయన నాయకుడిగా ఎంత ఎదిగినా అవసరంలో ఉన్నవారి విషయంలో మాన వత్వ ంతో స్పందించి సాయం చేయడంలో ఉన్న తృప్తిని లోకేష్‌ను చూసే నేర్చుకుంటున్నామని అన్నారు. ఇటు ప్రజలకు, అటు కార్యకర్తలకు ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ఎప్పటికప్పుడు తమలో కొత్తస్ఫూర్తిని నింపుతూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ నేతగా ఎదుగుతున్న యువ నేత లోకేష్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



- ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు
- అనేక చోట్ల సేవా కార్యక్రమాల ఏర్పాటు

ఆంధ్రరాష్ట్ర భవిష్యత్తుకు ఆశా కిరణం యువ నాయకులు, రాష్ట్రమంత్రి నారా లోకేష్ అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. గురువారం మంత్రి నారా లోకేష్ జన్మ దినోత్సవ వేడుకలను గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ ఐలాండ్ సెంటర్లో నారా లోకేష్ జన్మదినోత్సవ కేక్ ను ఎమ్మెల్యే నసీర్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రికుడిగా రాష్ట్రమంతా పర్యటించి ప్రజల కష్టాలను, కన్నీళ్లను స్వయంగా తెలుసుకున్నారని వివరించారు. పాదయాత్ర సమయంలో యువత, రైతుల, వ్యాపారుల, నిరుద్యోగుల సమస్యలను విని వారికి భరోసా కల్పించారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకున్నారన్నారు. విద్య, ఐటీ శాఖ మంత్రిగా తమదైన ముద్ర వేశారని, ఐటీ ప్రాజెక్టులతోపాటు విద్యా ప్రమాణాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. ఈ క్రమంలో మెగా పేరెంట్స్ మీట్ ద్వారా కేంద్ర మంత్రులే రాష్ట్రం వైపు చూసేలా చేశారన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు లోకేష్ కృషి ప్రశంసనీయమని తెలిపారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ ఆదర్శ నేతగా ఎదుగుతున్నారని వివరించారు . ఆంధ్రప్రదేశ్ కు భావినేత అని చెప్పడానికి సందేహం లేదని స్పష్టం చేశారు.

**విస్తృతంగా సేవా కార్యక్రమాలు**

నారా లోకేష్ జన్మదినోత్సవ సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో వివిధ సేవా కార్యక్రమాలు ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పేదలకు చీరల పంపిణీ చేపట్టారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు .అనేక ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమాల్లో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్, డిప్యూటీ మేయర్ సజీలా, కార్పొరేటర్లు ఎలా యల్లవుల అశోక్, మీరావలి, చిట్టి, డిప్యూటీ మేయర్ గౌస్, జాగలముడి శ్రీనివాస్, ఖుద్దుస్, సముద్రాల గణేష్, గుడిపల్లి వాణి, రబ్బాని, గాలి సతీష్, మొహమ్మద్ హఫీజ్, కోట పిచ్చిరెడ్డి, వంగర కొండలు, కొత్తూరు వెంకట్, గుడిమెట్ల దయారత్నం, ఇతర టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మాచర్లలో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



**మాచర్ల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా మాచర్ల లో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 42 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మాచర్ల పట్టణంలో పలు చోట్ల ఎంతో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపడమే ఆశయంగా లోకేష్ కష్టపడుతున్నారన్నారు. కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించి.. సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన గొప్ప నాయకుడు లోకేష్" అంటూ కొనియాడారు. ముఖ్యంగా యువగళం పాదయాత్ర ద్వారా కొన్ని వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల్లో టిడిపిపై పట్టు ఏర్పడేలా చేశాడున్నారు. గ్రామ గ్రామంలో తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకున్న నాయకుడు లోకేష్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మరియు మాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## లోకేష్‌ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి : చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్ :** అన్నా అంటూ ఒక్క ఎస్సెమ్మెస్, ఒక్క వాట్సాప్ సందేశం వస్తే చాలు సప్తసముద్రాల ఆవల ఉన్నా సాయం అందిస్తూ ప్రజాసేవకు కొత్తభాష్యం చెబుతున్న ఆదర్శ నాయకుడు మంత్రి లోకే ష్ అంటూ కొనియాడారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. తాతకు తగ్గ మనవడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా రాష్ట్రాభివృద్ధి, తెలుగువారి ఔన్నత్యం కోసం ప్రతిక్షణం కష్టపడుతున్న ఆయన నిండునూరేళ్ళు, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని కోరుకుంటున్నా అంటూ లోకేష్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం మాట్లాడిన ఆయన రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా నిత్యం శ్రమిస్తున్న మంత్రి నారా లోకేష్ కి, కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలిచి సహకరించాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర్నుంచీ ఐటీ శాఖమంత్రిగా గూగుల్ క్లౌడ్, టీసీఎస్ లాంటి దిగ్గజ కంపెనీలకు రాష్ట్రానికి తీసుకుని వచ్చి రాష్ట్రంలో వేలాదిమందికి ఉపాధి కల్పించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. 117 జీవోను రద్దు చేసి విద్యా ర్థులకు ఎంతో మేలు చేశారని. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చారన్నారు. ప్రతిపాఠశాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నారని, పిల్లకు నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారని తెలిపారు. లోకేష్ గతంలో పంచా యతీ రాజ్ శాఖమంత్రిగా కూడా ఎంతో మంచి చేశారని గ్రామాల్లో 25వేల కి.మీ. సిమెంట్ రోడ్లు వేశారు. 24వేల మరుగుదొడ్లు నిర్మించి స్వచ్ఛంధ్రను విజయవంతం చేశారన్నారు. నేటి యువత కూడా ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు రాష్ట్రానికి దిక్సూచీలాంటి లోకేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అతి చిన్నవయస్సులోనే ఎంతో అనుభవం గడించి, రాష్ట్రం కోసం అహర్నిశలు కష్ట పడుతున్న నాయకుడు లోకేష్ అన్నారు. తెలుగుయువత ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలు ఏర్పాటు చేశారన్నారు. పండ్లు పంపిణీ, అనాథాశ్రమాల్లో భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.

## తక్కువ టైంలో ఎక్కువ లాభాలు వస్తాయనే వారి మాటలు నమ్మొద్దు : గుంటూరు వెస్ట్ డీఎస్పీ ఆనంద్



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు కావాలంటే తాము నిర్వహిస్తున్న కెమికల్ ఫ్యాక్టరీలో పెట్టుబడి పెట్టాలని పమిడి అనిల్ కుమార్ అనే వ్యక్తి నమ్మించి రాజుపాలెం రమేష్ అనే వ్యక్తి తో పాటు మరో 32 మంది నుంచి సుమారు 15 కోట్లు వసూలు చేసిన నేరారోపణలపై పమిడి అనిల్ కుమార్ అరెస్ట్ చేసినట్లు వెస్ట్ డి.ఎస్.పి కె ఆనంద్ గురువారం విలేకరులతో తెలిపారు. ఈమెకు అరన్నపేట ఎస్ హెచ్ ఓ వీరాస్వామి తో కలిసి అరుణలపేట పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎన్ ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ కెమికల్స్ రీసైక్లింగ్ కంపెనీలో పెట్టుబడులు పెడితే అది తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు చూపిస్తానని తనతో పాటు ఎక్కువమంది పార్ట్నర్లుగా ఉన్నారని తెలిసినవారికి , స్నేహితులకు, తక్కువ టైంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని కోరిక ఉన్న వారికి ఆశ చూపి పార్ట్నర్లుగా చేర్చుకోవడం జరిగిందన్నారు. ఇలా పెట్టుబడి పెట్టిన వారికి మొదటి విడతగా ఎక్కువ లాభాలను ఆశ చూపించడం జరిగింది అన్నారు. ఇదా సుమారు 32 మందికి వద్ద డబ్బులు తీసుకున్నట్టుగా తమకు సమాచారం ఉందన్నారు. రాజుపాలెం రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహించి నిందితులను అరెస్ట్ చేశామన్నారు.

## రైలు పేటలో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్** : దుగ్గిరాల గ్రామంలోని రైలుపేట బోస్ బొమ్మ సెంటర్ లో గల అన్న క్యాంటీన్ వద్ద గురువారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ కేకును కట్ చేసి లోకేష్ కుశుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం ప్రత్యేకంగా తయారు చేసిన వంటకాలతో క్యాంటీన్ వద్ద నిరుపేదలకు భోజనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కే.సం నేని శ్రీ అనిత ,ఎంపీపీ షేక్. జబీన్ ,గూడూరు వెంకటరావు, జంపాల సుబ్బారావు, వాసిరెడ్డి శ్రీనివాసరావు, కొందూరు ముత్తయ్య, గొరనేని అనిల్ వల్లూరు నరసింహారావు, ఎండి. నిజాముద్దీన్, పసుపులేటి సాయి చైతన్య ,మరియ రోజమ్మ, రవి, హర్ష, చిరంజీవి, చంటి,ఏడుకొండలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**వినుకొండ మేజర్ న్యూస్** : స్థానిక బోస్ బొమ్మ సెంటర్ వద్ద ఉన్న సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన రాష్ట్ర స్వయంసేవక సంఘ్ నాయకులు. ఈ కార్యక్రమంలో అనేక మంది కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని సుభాష్ చంద్రబోస్ జీవిత విశేషాలను మననం చేసుకోవడం జరిగింది కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ గుంటూరు విభాగ్ వ్యవస్థ ప్రముఖ్ వక్త కొత్తమాసు రవి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ జరిపినటువంటి పోరాట విశేషాలు గురించి వివరంగా తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులు మరియు హిందూ బంధువులు పాల్గొని వారికి ఘనంగా పుష్పాంజలి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ పెద్దలు వినుకొండ ఖండ కార్యవాహ ఇమ్మడిశెట్టి మల్లికార్జున, గట్టుపల్లి కాశి, అయితా రామారావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మిత్తింటి కృష్ణాంజనేయులు, దేవతి పెద్ద నరసింహారావు, కొల్లిపర నాగేశ్వరరావు, కొప్పురావూరి కోటేశ్వరరావు, బండి వెంకటేశ్వర్లు మరియు, ప్రచార ప్రముఖ్ గోనుగుంట్ల లక్ష్మీ రాజేష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## ఏఎన్‌యూలో మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకలు



**ఏ ఎన్ యు,/ పెదకాకాని మేజర్ న్యూస్** : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో టిఎన్టియుసి, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ , మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు వర్సిటీ ముఖద్వారం వద్ద జరిగాయి. ఈ సందర్భంలో ఉద్యోగులు బాణాసంచా కాల్చి, కేక్ కటింగ్ తో మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ముఖ్యఅతిథిగా ఎడ్లూరి రాధాకృష్ణ, వికాస కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస రావు లు హాజరై కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిండు నూరేళ్లు సుఖశాంతులతో మరిన్ని జన్మదిన వేడుకలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు త్రిమూర్తిరావు , బసవేశ్వర రావు, కృష్ణ , వేణు, కిషోర్ వికాస సంయుక్త కార్యదర్శి నేలపాటి నాగేశ్వరావు, ఎల్ ఎస్.రాంబాబు, నూతక్కి వెంకటేశ్వరావు, ఎం శ్రీనివాసరావు, టిఎన్టియుసి నాయకులు మేక ప్రకాష్, నేలపాటి రమేష్ , బురదగుంట రత్తయ్య, కోడూరు కనకరాజు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు నితీష్ యాదవ్ , భాగ్యరాజు, సాయి, శ్రీను, జనసేన యువ నాయకు జగదీష్ స్కాలర్స్, సతీషు, కాశి, డైలీ వేజెస్ యూనియన్ అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు సాంబయ్య, రాజకుమార్, ఎస్ ఎస్ రాజు, శ్రీనివాస్, ఒప్పంద ఉద్యోగుల నాయకులు కెవి సుధీర్, శివరామకృష్ణ, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని విద్యార్థి ఆత్మహత్య



**మంగళగిరి, మేజర్ న్యూస్** : మంగళగిరి మండలం కురగల్లు అమృత యూనివర్సిటీ హాస్టల్ గదిలో ఓ విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ తెలిపిన వివరాల మేరకు... తమిళనాడుకు చెందిన కేకే నవదేవ్ (22) కురగల్లు అమృత యూనివర్సిటీలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం తెల్లవారుజామున నవదేవ్ హాస్టల్ గదిలోని సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. సంఘటన ప్రాంతంలో విద్యార్థి నవదేవ్ ఆత్మహత్య కు పాల్పడే ముందు వ్రాసిన సూసైడ్ లెటర్ ను స్వాధీనం చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ వెంకట్ తెలిపారు.

# మంగళగిరి ప్రీమియర్ లీగ్ విజేత గుంటూరు జిల్లా జట్టు







**మంగళగిరి, మేజర్ న్యూస్** : ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ప్రీమియర్ లీగ్, సిజన్-3 పోటీలలో గుంటురు జిల్లా జట్టు విజేతగా నిలిచింది. గుంటూరు వర్సెస్ నెల్లూరు మధ్య ఉత్కంత బరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో గుంటూరు జట్టు 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు చేతుల మీదుగా బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా అంబటి రాయుడు మాట్లాడుతూ నియోజకవర్గం లోని యువతను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ ఎంతో ఖర్చుతో కూడిన క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం టోర్నమెంట్లను నిర్వహించడం అభినందనీయ మన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఏపీలోనే క్రీడాకారులు ప్రాక్టీస్ చేయడానికి సౌకర్యాలు ఉన్నాయని పేర్కొన్నారు. క్రీడాకారులు పోటీల్లో రాణించి ఉన్నతస్థాయికి చేరుకోవాలని కోరారు. క్రీడాకారులకు కావాల్సిన కాన్ఫిడెన్స్ కోచ్ లు ఇవ్వాలన్నారు. కాన్ఫిడెన్స్ ను మించిన స్కిల్ మరొకటి లేదన్నారు. ప్రాక్టీస్ కి మ్యాచ్ కి మధ్య తేడా తెలిసినప్పుడు క్రీడాకారుడు విజయవంతం అవుతారని అన్నారు. రానున్న రోజుల్లో ఏపీ నుంచి ఎంతో మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ఆడనున్నారని చెప్పారు. ప్రతి క్రీడాకారుడు ప్రాక్టీస్ తో పాటు మైండ్ ఫ్రెస్ గా ఉంచుకోవాలి. ఏపీలో క్రీడా రంగం మరింతగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని అన్నారు.

**యువ క్రీడాకారులలో ఉత్సాహం...**

తొలుత గెలుపొందిన విజేతలకు భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు, ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, ఏసీఏ అపెక్స్ కమిటీ కౌన్సిల్ మెంబర్ దంతు గౌరు విష్ణు తేజ్, సేల్ కంపెనీ యాజమాని రాఖి గిల్, సక్కు గ్రూపు అధిపతి ధర్మతేజ, ఉషోదయ సంస్థ అధిపతి యుగంధర్‌ల చేతులు మీదగా నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేశారు. ఫైనల్ మ్యాచ్‌తో క్రికెట్ స్టేడియం సందండిగా మారింది.

**ఉత్కంట భరితంగా ఫైనల్ మ్యాచ్**

ఫైనల్ మ్యాచ్‌ను 20 ఓవర్లకు నిర్ణయంచగా టాస్ గెలిచిన గుంటూరు జట్టు నెల్లూరును బ్యాటింగ్ కు ఆహ్వానించింది. బ్యాటింగ్ కు దిగిన నెల్లూరు జట్టు 20 ఓవర్లలో 10 వికెట్ల నష్టానికి గాను 160 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ కు దిగిన గుంటూరు జట్టు 18.4 ఓవర్లలో 161 పరుగులు చేసి నెల్లూరుపై గెలుపొందింది. 48 పరుగులు చేసి 5 వికెట్లు తీసిన మహిప్ కుమార్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ను గెలుచుకున్నారు. తృతీయ స్థానం కొరకు కడప వర్సెస్ విజయనగరం జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో కడప జట్టు విజయం సాధించింది. 23 బంతుల్లో 50 పరుగులు చేసిన ధ్రువ కుమార్ రెడ్డి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సొంతం చేసుకున్నారు.

**క్రీడాకారులకు ఆర్థిక ప్రోత్సాహకాలు**

ప్రీమియర్ లీగ్, సిజన్-3 పోటీలలో విజేతగా నిలిచిన గుంటూరు జట్టుకు కొమ్మారెడ్డి కిరణ్ సహకారంతో రూ 3 లక్షలు నగదు బహుమతి అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన నెల్లూరు జట్టుకు రూ 2 లక్షలు కాట్రగడ్డ మధు సుధన్ రావు, తృతీయ స్థానంలో నిలిచిన కడప జట్టుకు రూ. లక్ష నగదును పల్నాటి నాగేశ్వరరావు, అమిరిశెట్టి సాంబశివరావు సహకారంతో నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు హాజీ మొహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**గుంటూరు, మేజర్ న్యూస్** : గుంటూరు తూర్పు నియోజకవర్గం టిడిపి నాయకులు హాజీ మొహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుంటూరు బస్టాండ్ సెంటర్ లోని స్వర్గీయ నందమూరి ఎన్టీఆర్ విగ్రహం కూడలిలో టీడీపీ సీనియర్ నేత హాజీ మహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నేత హాజీ మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి స్వర్గీయ నందమూరి తారక రామారావు చేసిన మేలును నేడు ప్రజల్లోకి తీసుకు వెళ్తున్న నాయకుడు నారా లోకేష్ అని అన్నారు. ాష్ట్ర అభివృద్ధి కోసం, రాష్ట్ర సంక్షేమం కోసం దావోస్ లో జరుగుతున్న సదస్సులో పాల్గొన్న నారా లోకేష్ స్ఫూర్తి నేటి యువతకు అందరికీ ఆదర్శమన్నారు. దావోస్ పర్యటనలో నారా లోకేష్ రాష్ట్రం కోసం చేస్తున్న కృషి ఫలించాలని, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు రావాలని, తద్వారా రాష్ట్ర యువత భవిష్యత్తు బాగుండాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో లోకేష్ కష్టానికి రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుందని టీడీపీ సీనియర్ నేత హాజీ మహమ్మద్ హుస్సేన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి : గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



**మంగళగిరి, మేజర్ న్యూస్** : మంత్రి నారా లోకేష్ లా విద్యార్థులు కష్టపడి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. రాష్ట్ర మంత్రి, మంగళగిరి స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని గురువారం మంగళగిరి పట్టణంలోని వివర్స్ కాలనీ మున్సిపల్ హైస్కూల్లో సోలార్ సంస్థ వారిచే 1100 మంది విద్యార్థిని విద్యార్థులకు ధర్మ వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ 40 సంవత్సరాలు తర్వాత మంగళగిరిలో టిడిపి భారీ మెజారిటీతో గెలిచి లోకేష్ చరిత్ర సృష్టించారని అన్నారు. సోలార్ సంస్థ సీఈవో కొల్లి గోపాలరావు మాట్లాడుతూ మంత్రి లోకేష్ స్ఫూర్తితో సమాజానికి సహాయం చేయాలనే ఉద్దేశంతో విద్యార్థులకు వాటర్ బాటిల్స్ నుపంపిణీ చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె శ్రీనివాసరావు, కెలో ఇండియా సభ్యులు డాక్టర్ కాకాణి తరుణ్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, ఉపాధ్యాయ సంఘం నాయకులు, కే సైదా నాయక్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహాల జోలికొస్తే ఊరుకోం- బీఎస్పీ స్టేట్ కోఆర్డినేటర్ ఆర్జే మల్లికల



**తెనాలి, మేజర్ న్యూస్** : రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల జోలికివస్తే ఊరుకోమని బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ మల్లికల ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెనాలి నియోజకవర్గపు బహుజన సమాజ్ పార్టీ సమీక్ష గురువారం నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయన గుంటూరు జిల్లా అధ్యక్షులు కూరపాటి సుబ్బారావు తో కలిసి పాల్గొన్నారు. తొలుత తెనాలి రజక చెరువు వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని నిర్మాణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కూరపాటి సుబ్బారావుమాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ నిర్మాణంలో భాగంగా తెనాలి వచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర కోఆర్డినేటర్ మల్లికలు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందిస్తే దానిని మరచి పార్లమెంట్ లోను మరియు కిందిస్థాయి వర్గాలలోను విమర్శించే స్థాయికి రాజకీయ నాయకులు దిగజారిపోయారని విమర్శించారు. అంబేద్కర్ జోలికి వస్తే, అంబేద్కర్ విగ్రహాల జోలికి వచ్చిన సహించేదిలేదని హెచ్చరించారు. తెనాలి లో ఉన్న విగ్రహ నిర్మాణం జోలికి వస్తే బిఎస్పీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పిలుపునిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ తెనాలి నియోజకవర్గ ఇంచార్జ్ కారుమంచి సునీల్ సందీప్, అందే శ్యామ్ బోనిగల ప్రదీన్, సముద్రాల కన్నా, యనమద్రి శ్యామ్, కంచర్ల సుమంత్, పిల్లి తిమోతి, వంపుగళ్ల సురేష్, గుమ్మడి అనిల్, విజయ్ కుమార్ తదితర బిఎస్పి నాయకులు పాల్గొన్నారు

# త్రాగునీటి పైప్ లైన్ మరమత్తు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోని 3 వంతెనల వద్ద 700ఎంఎం దయా సిఐ పైప్ లైన్ మరమత్తు పనులను నిర్దేశిత గడువుకి ముందే పూర్తి చేయాడానికి ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం కమిషనర్ 3 వంతెనల వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి, పనుల వేగవంతంపై ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పైప్ లైన్ మరమత్తు పనుల వలన నాజ్ సెంటర్ (ఎల్ఎల్ఆర్) రిజర్వాయర్ పరిధిలో [illegible] త్వరితగతిన పూర్తి చేయడానికి ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పనుల వేగవంతంకు రాత్రి సమయంలో చేయడానికి తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పనులకు రైల్వే అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. పర్యటనలో ఈఈ సుందర్రామిరెడ్డి, డిఈఈ కళ్యాణరావు, ఏఈ మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు మరియు తెలుగు యువత నాయకులు తదితరులు పాల్గొని మంత్రి లోకేష్ రాష్ట్రానికి అందించిన సేవలను కొనియాడారు. రాష్ట్రంలో పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అధ్యనం చేసి వాటి పరిష్కారానికి నిబద్ధతతో పనిచేస్తున్నారని కొనియాడారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పార్టీ తెలుగు యువత రాష్ట్ర నాయకులు పాలడుగు ప్రణీత్, నాయకులు ఖుద్దూస్, తాడిబోయిన హరిప్రసాద్, రాష్ట్ర నాయకులు ఈదర పూర్ణచంద్, అశోక్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సరస్వతి అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లు రద్దు

### తాసిల్దార్ క్షమారాణి

**మాచవరం, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా మాచవరం మండలంలోని చెన్నై పాలెం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులకు చెందిన సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ పేరుతో 2015లో రిజిస్ట్రేషన్ చేసిన భూముల్లో 24.8 4 ఎకరాల రిజిస్ట్రేషన్ లను అధికారులు రద్దు చేశారు. వేమవరం పిన్నెల్లి గ్రామాల్లో ఈ భూములు అసైన్డ్ భూములని వాటిని అనుభవించాలి తప్ప విక్రయించకూడదని బుధవారం పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం అధికారులు సంబంధిత అధికారులకు నోటీసులు కూడా జారీ చేశారు. పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాలతో మాచవరం తాసిల్దార్ యం క్షమారాణి ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ చర్యలు తీసుకోవడం జరిగింది.

# తెనాలిలో రెచ్చిపోతున్న రౌడీషీటర్లు



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలిలో రౌడీషీటర్లు రెచ్చిపోతున్నారు. అకారణంగా యువకులు సాధారణ ప్రజలపై దాడులు చేస్తూ హత్యాయత్నాలకు పాల్పడుతున్నారు. ఇటువంటి సంఘటనలతో పట్టణంలో భయానక వాతావరణం నెలకొన్న నేరాల అదుపు చేయడంలో పోలీసు అధికారులు విఫలమయ్యారన్న విమర్శలు వస్తున్నాయి. ఇటీవల గాంధీచౌక్‌లో తేలప్రోలుకు చెందిన యువకుడిపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి కత్తితో దాడి, 20 రోజుల క్రితం గాంధీచౌక్‌లోని బట్టల షాపులో ఓ వ్యక్తిపై రౌడీషీటర్ రాడ్డుతో దాడి ఘటనలు మరువక ముందే తాజాగా గురువారం మరో ఘటన జరిగింది. పాతగవర్నమెంట్ హాస్పటల్ వద్ద పట్టపగలే నడిరోడ్డుపై ఓ యువకుడి మీద ఐతానగర్ కు చెందిన రౌడీషీటర్ నూతలపాటి అరుణ్ దాడి చేశారు. మల్లెపాడుకు చెందిన శ్రీ రామ్ రాజు ప్రకాశం రోడ్డులో ఏఎస్ఎన్ కాలేజి సమీపంలో సమోసాల బడ్డీ పెట్టుకుని వ్యాపారం చేసుకుంటున్నాడు. అతని భార్య నెహ్రూరోడ్డులో ఓ హాస్పటల్ వద్ద సమోసాలు బడ్డీ వ్యాపారం చేస్తోంది. అయితే శ్రీరామ్ రాజుకు ఈ మధ్యన ఐతానగర్‌కు చెందిన రౌడీషీటర్ అరుణ్ పరిచయమై తరచూ తనను బండి మీద వేరే ప్రాంతంలో దింపమని అడుగుతున్నాడు. ఒకట్రెండు సార్లు దింపిన శ్రీరామ్ రాజు గురువారం తనకు కుదరదని చెప్పి మధ్యలో దింపేసి వెళ్లాడు. దీంతో ఆగ్రహించిన రౌడీషీటర్ అరుణ్ యువకుడు శ్రీరామ్ రాజుపై పాతగవర్నమెంట్ హాస్పటల్ వద్ద దాడికి దిగాడు. బండి తాళంతో శ్రీరామ్ రాజు చెవిలో పొడవడంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. రక్తస్రావంతో తెనాలి ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. యువకుడితో రౌడీషీటర్ వాగ్వాదం చేయడం, బండిపై వెళ్లడం వంటి దృశ్యాలు అక్కడ సిసి కెమేరాల్లో రికార్డయ్యాయి. అకారణంగా తన భర్తపై దాడి చేశారంటూ యువకుడి భార్య లక్ష్మీ వాపోయింది.

# పశు ఆరోగ్య శిబిరాలు రైతులు సద్వినియోగం చేసుకోండి

### మండలంలో 897 పశు ఆరోగ్య సేవలు

### ఏరియా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలో రైతులు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బస్సు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం ఏరియా పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని శ్రీ రుక్మిణిపురం, ఎస్సీ తండాల్లో జరిగిన ఉచిత పశు ఆరోగ్య శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గురువారం జరిగిన ఆరోగ్య శిబిరంలో 897 పశు వైద్య సేవలు పశు వైద్య అధికారులు డాక్టర్ కే వెంకటేశ్వరరావు , డాక్టర్ వి రాము పశు వైద్య సిబ్బందితో సేవలు అందించడం జరిగిందని ఆయన అన్నారు. పశు వైద్యశాల వైద్యులు డాక్టర్ కే వెంకటేశ్వరరావు, డాక్టర్ వి రాములు మాట్లాడుతూ ఈనెల 20 నుండి 30వ తేదీ వరకు మండలంలో బస్సు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. వైద్య శిబిరాలకు రైతులు స్పందన బాగుందని, జరగబోయే బస్సు ఆరోగ్య శిబిరాలు రైతులు పాల్గొని పశువైద్య సేవలను ఉపయోగించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యశాల సిబ్బంది, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి 76 లక్షల విలువైన స్మగ్లింగ్ సిగరెట్లు స్వాధీనం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** విజయవాడ కస్టమ్స్ ప్రివెంటివ్ కమిషనరేట్ అధికారులు, గుంటూరు సెంట్రల్ జి ఎస్ టి అధికారులు కలిసి సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ లో విజయవాడలో భారీగా విదేశీ గుర్తులు కలిగిన స్మగ్లింగ్ సిగరెట్ల ను స్వాధీనం చేసుకున్నట్లు కస్టమ్స్ అండ్ సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి తెలిపారు. గురువారం ఆటోనగర్ లోని కస్టమ్స్ ఎ.పి కార్యాలయంలో స్మగ్లింగ్ సిగరెట్ వివరాలను కమిషనర్ వెల్లడించారు. ఈ సందర్భంగా కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ..విజయవాడ రామవరప్పాడు లోని ఓ గోడౌన్ లో విదేశీ గుర్తులు కలిగిన ప్యారిస్ బ్రాండ్ సిగరెట్లు దాచి వున్నట్లు గుర్తించామన్నారు. ఇవి ఎనభైఎనిమిది హెచ్.డి.పి.ఇ సంచుల్లో భద్రపరచివున్నాయన్నారు. సిగరెట్ ప్యాకింగ్ లపై ఎటువంటి హెచ్చరికలు లేవన్నారు. వీటిని పన్ను కట్టని నకిలీ బ్రాండెడ్ సిగరెట్లు గా గుర్తించి, మొత్తం 17 లక్షల 60 వేల సిగరెట్ స్టిక్ లను స్వాధీనపరచుకున్నామన్నారు. వీటి విలువ మార్కెట్‌లో కోటి 76 లక్షలు వుంటుందని కమిషనర్ తెలిపారు.

**సిగరెట్లు రవాణా చేస్తే అరెస్టే**

కస్టమ్స్ చట్టం 1962 ప్రకారం, 110 వ సెక్షన్ కింద సిగరెట్లు పట్టుకొనగా, ఈ సిగరెట్లు స్మగ్లింగ్ చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కమిషనర్ నరసింహారెడ్డి వివరించారు. ఇద్దరు వ్యక్తులను బుధవారం విశాఖపట్నం లోని ఆర్థిక నేరాల కోర్టులో హాజరు పరచగా, అక్కడ ప్రత్యేక న్యాయమూర్తి ఇరువురికి రెండు వారాలు పాటు రిమాండ్ విధించినట్లు తెలిపారు. విదేశీ సిగరెట్లు అక్రమంగా దిగుమతి చేసుకున్నా, పన్ను చెల్లించని స్వదేశీ సిగరెట్లు రవాణా చేసినా అరెస్ట్ తప్పదని ఈ సందర్భంగా కమిషనర్ హెచ్చరించారు. ఇలాంటి సిగరెట్లు కిళ్ళీ కొట్లలో అమ్మినా కూడా నేరమే అవుతుందని, భారీ జరిమానాలు కూడా వుంటాయని ఆయన స్పష్టం చేసారు. ఈ ఆర్థిక సంవత్సరంలో విజయవాడ కస్టమ్స్ కార్యాలయం 8 కోట్ల 26 లక్షల విలువైన 82 లక్షల సిగరెట్ స్టిక్ లను స్వాధీన పరచుకున్నట్లు కమిషనర్ తెలిపారు.

## జడ్పిలో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు




**గుంటూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గుంటూరు జిల్లా పరిషత్ క్యాంప్ కార్యాలయంలో గురువారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెరహహెనీ క్రిస్టినా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ దంపతు లు మంత్రి లోకేష్ జన్మదిన కేకును కట్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువనేత మంత్రి లోకేష్ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు వేలాది కిలోమీటర్లు యువగళం ద్వారా పాదయాత్ర నిర్వహించి కార్యకర్తలు నాయకులలో ఉత్సాహాన్ని నింపి పార్టీ అధికారంలోకి రావడానికి ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు ఈ రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని వినూత్నంగా అమలు చేస్తున్నారని కొనియాడారు ఈ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి విదేశాల్లో పర్యటించి పెట్టుబడులు తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి కృషి చేస్తున్నారని చెప్పారు మంత్రి నారా లోకేష్ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు ఆయన అడుగుజాడల్లో నడుస్తామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దవరంలో 'పరాక్రమ దివస్' వేడుకలు



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దవరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి పూలతో ఘన నివాళులు తెలియజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125వ జయంతి సందర్భంగా 2021 వ సంవత్సరంలో నేతాజీ జయంతిని 'పరాక్రమ దివస్' గా భారత ప్రభుత్వం ప్రకటించిందని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు నేతాజీ జీవిత చరిత్ర గురించి ప్రసంగించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగవైకల్యంతో వచ్చే వారి అర్జీలను ప్రత్యేకంగా పరిశీలించండి : కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** వికలాంగులకు పెట్రోల్ మంజూరుకై ధృవీకరణ కోసం బాలకృష్ణ అందించిన అర్జీని పరిశీలించి, తగు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఉపా సెల్ పిఓని ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ కమిషనర్ కార్యాలయంలో ఆర్.అగ్రహారం నివాసి వికలాంగులుడైన టి.బాలకృష్ణ కమిషనర్ ని కలిసి స్వయం ఉపాధి చేసుకుంటూ, వికలాంగ కోటాలో ప్రభుత్వం మంజూరు చేసిన 3 చక్రాల వాహనంకు పెట్రోల్ మంజూరు కోసం ధ్రువీకరణ పత్రం కోసం అర్జీ అందించారు. స్పందించిన కమిషనర్ తక్షణం సదరు అర్జీని క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరితగతిన తగు చర్యలు తీసుకోవాలని ఉపా సెల్ పిఓని ఆదేశించారు.

## మిర్చి యార్డుకు వచ్చే ప్రతి రైతుకు ఉచిత భోజనం : జాయింట్ కలెక్టర్ భార్గవతేజ

**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ లో రైతులు పండించిన మిర్చి పంటను అమ్ముకోవడానికి వచ్చిన వారందరికీ మధ్యాహ్న భోజనం పథకాన్ని ఉచితంగానే అందజేస్తున్నట్లు గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ, మార్కింగ్ శాఖ డైరెక్టర్ విజయ సునీత పేర్కొన్నారు. ప్రతి ఏటా మిర్చి సీజన్ ప్రారంభ దశలో గుంటూరు మిర్చి యార్డ్ కు మిర్చి పంటను అమ్ముకునేది వచ్చిన ప్రతి ఒక్క రైతుకు ఉచితంగానే భోజనం అందించడం పరిపాటిగా వస్తోంది. ఈ సీజన్ ప్రారంభంలోను రైతులందరికీ ఉచిత భోజనం పథకాన్ని యాడ్ సెక్రటరీ వినుకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్, మార్టిన్ శాఖ డైరెక్టర్లు గురువారం ఉదయం ప్రారంభించారు. ఏ ఒక్క రైతుకి ఇబ్బంది లేకుండా ప్రతి రైతుకి భోజనం అందేలా చూడాలని ఆదేశించారు.

# యువతరానికి స్ఫూర్తిగా యువనేత నారా లోకేష్



## రావిపాటి సాయి కృష్ణ

**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో యువతకు మంత్రి నారా లోకేష్ ఆదర్శంగా నిలిచారని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ. అన్నారు. యువనేత మానవ వనరులు, విద్య, ఐటి మరియు ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం,గుంటూరు, బృందావన్ గార్డెన్స్ లోని ప్రభుత్వ అందుల వసతి గృహంలో జరిగాయి.గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి అల్పాహారం అన్నదాన కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే ధేయ్యంగా రాజకీయాలలో అడుగులు వేసిన నారా లోకేష్ రాజకీయాలలో తనదయిన మార్కుతో ముందుకు సాగుతూ యువ గళ సారధిగా గత రాక్షస నియంత పైన పోరాడి నవ శఖానికి నాంది పలుకుతూ విద్యావ్యవస్థలో నవీన మార్పులతో యువతరానికి స్ఫూర్తిగా నిలిచిన వైనం స్ఫూర్తిదాయకమని అన్నారు. రానున్న రోజుల్లో నారా లోకేష్ దేశం గర్వించదగ్గ గొప్ప నేతగా ఎదగాలని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్గా పేదప్రజల పెన్నిధిగా తిరుగులేని నేతగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్,కార్యనిర్వాహక కార్యదర్సులు వేమా విజయ్ కాంత్, మన్నెం శ్రీనివాస్ రావు,గుంటూరు పశ్చిమ ప్రధాన కార్యదర్శి షేక్ ఇమ్రాన్, షేక్ ఇలియాజ్, ఉపాధ్యక్షులు పప్పుల రాంబాబు, గుంటూరు పశ్చిమ వాణిజ్య విభాగం అధ్యక్షులు తల్లం చంద్రశేఖర్, కార్యనిర్వాహక కార్యదర్శి కోలా మల్లికార్జునరావు, తూర్పు తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీపతి రాంబాబు, తెలుగు యువత నాయకులు చిక్కాల శివరామ కృష్ణ, బుల్లా కుమార్ బాబు, యస్వంత్, శేషాద్రి సాంబశివరావు, బషీర్, నవీన్, తథితరులు పాల్గున్నారు.

# ఏ రోజుకైనా కమిషనర్ జవాబు తప్పక తప్పదు..

**గుంటూరు ప్రజలకు బుడమేరు ప్రమాద బాధితులకు చేసిన సహాయం లెక్కలు చెప్పాల్సిందే ఫైల్ కోసం సమయం ఇచ్చినా సహకరించని కమిషనర్ పై మేయర్ ఆగ్రహం..**



**గుంటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని సుమారు పది లక్షలు జనాభా చెల్లించిన పన్నుల నుండే బుడమేరు వరద బాధితులకు 9. 24 కోట్ల రూపాయలకు పైగా సహాయం అందించామని, ఆ లెక్కలు ఏనాటికైనా గుంటూరు నగర ప్రజలకు చెప్పాల్సిందేనని నగరపాలక సంస్థ మేయర్ శివ నాగ మనోహర్ నాయుడు పేర్కొన్నారు. గత వారం పది రోజులుగా నడుస్తున్న వివాదానికి ముగింపు పలికేలా గురువారం ఉదయం 11 గంటల నుండి రెండు గంటల వరకు మీర్ ఛాంబర్ లోని కూర్చుని ఉంటానని కనీసం కొద్దిపాటి నిజాయితీ ఉన్న బుడమేరు వరద బాధితులకు సహాయం చేసిన లెక్కలు వివరాలతో కూడిన ఫైలును తనకు అందజేయాలని ముందు రోజే చెప్పినప్పటికీ గురువారం రెండు గంటల లోపు ఇవ్వకుండా అధికారులు పంపి లేనని చెప్పడం ఆయన అవినీతికి తార్కాణమని అన్నారు. ఆయన చాంబర్లోనే మేయర్ పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమిషనర్ ఉద్యోగ జీవితంలో ఇదొక మాయని మచ్చలా నిలుస్తుంది అని స్పష్టం చేశారు. ఎన్నాళ్ళు తప్పించుకుని తిరుగుతారో చూస్తానని, నగర ప్రజలకు, కౌన్సిల్ సభ్యులకు నగర కమీషనర్ సమాధానం చెప్పే వరకు వదిలేది లేదని నగర పునరుద్ఘాటించారు. అవినీతిపరుడు అయిన కమిషనర్ పై చర్యలు తీసుకునే వారికి ఈ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో 'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

జి.శ్రీనివాసరావు
గుంటూరు జిల్లా ఇన్‌చార్జి
సెల్ : 9959426987

ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)
స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.
సెల్ : 8897455466

జి.హిరన్మాయి(కన్నల్)
నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి
జిల్లా క్రైమ్ రిపోర్టర్

శేషగిరి రాజు
మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి
సెల్ : 8341408201

వై.ఏసుబాబు
గురజాల ఆర్సీ ఇన్‌చార్జి
సెల్ : 9701250872

బి.పూర్ణచంద్రరావు
సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9866246951

చెవుల రంగారావు
మెడికల్ రిపోర్టర్, గుంటూరు
సెల్ : 9490544635

యం.కృష్ణ
మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9393309149

వి.రవికుమార్
తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 99083 38200

డి. చైతన్య
వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9381968453

వి.లూథర్
నరసరావుపేట రిపోర్టర్
సెల్ : 7799382078

జి.ఏలియా
ముప్పాళ్ళ రిపోర్టర్
సెల్ : 9392231959

బి.సాంబశివరావు
రాజుపాలెం రిపోర్టర్
సెల్ : 9949382676

రమేష్
దుగ్గిరాల రిపోర్టర్
సెల్ : 9866782780

ఎస్.వెంకటేశ్వర్లు
పెదకాకాని రిపోర్టర్
సెల్ : 9948175840

కె.నాగరాజు
రిపోర్టర్, గుంటూరు
సెల్ : 7799881000

డి.రమేష్
ఈపూరు రిపోర్టర్
సెల్ : 9110734898

పి.లక్ష్మీనారాయణ
నూజెండ్ల రిపోర్టర్
సెల్ : 9666474953

ఎస్.కె. రవూఫ్
శావల్యాపురం రిపోర్టర్
సెల్ : 7989434737

అక్కిరెడ్డి
నరసరావుపేట మెడికల్ రిపోర్టర్
సెల్ : 9849134987

బి.గురవయ్య
వినుకొండ క్రైం రిపోర్టర్
సెల్ : 9908340426

వి.లక్ష్మీనారాయణ
రెంటచింతల రిపోర్టర్
సెల్ : 8500079075

పి.వెంకటేశ్వర్లు
దుర్గి రిపోర్టర్
సెల్ : 8185815858

టి.శ్రీకాంత్
వెల్దుర్తి రిపోర్టర్
సెల్ : 9912818723

పి.మణికంఠ
మాచర్లటౌన్ రిపోర్టర్
సెల్ : 7013169885

ఎస్.డి.మహబూబ్
మాచర్ల క్రైం రిపోర్టర్
సెల్ : 9989124898

ఎం.కోటేశ్వరరావు
మాచవరం రిపోర్టర్
సెల్ : 6303775169

డి.మల్లికార్జునరావు
యడ్లపాడు రిపోర్టర్
సెల్ : 8309237441

రమేష్
క్రోసూరు రిపోర్టర్
సెల్ : 9493148828

రాజ్‌కుమార్
పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్
సెల్ : 9160218268

షేక్ నాగూర్
నకరికల్లు రిపోర్టర్
సెల్ : 98489 26300

పి.ఆనంద్
వినుకొండ రూరల్ రిపోర్టర్
సెల్ : 8125125239

నాగరాజు
మంగళగిరి టౌన్ రిపోర్టర్
సెల్ : 9032258913

రమేష్
నరసరావుపేట రూరల్ రిపోర్టర్
సెల్ : 7075942600

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం.
9/1, అరండల్‌పేట, గుంటూరు.